# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 24 | జులై | 2024 ◆ పేజీలు : 7






# శాంతించిన... గోదావరి

- భద్రాచలంలో 50 అడుగుల వద్ద ప్రవాహం
- కొనసాగుతున్న రెండో ప్రమాద హెచ్చరిక
- వర్షాలు పడితే మళ్లీ వరద పెరిగే ప్రమాదం
- ముంపు ప్రాంతాల్లో వైద్య బృందాల శిబిరాలు

*భద్రాద్రి కొత్తగూడెం, జులై 23, ప్రజాజ్యోతి*

రెండు రోజులుగా ఉప్పొంగి ప్రవహించిన గోదావరి మంగళ వారం ఒక్కసారిగా శాంతిం చింది. ఎగువన భారీ వర్షాలు కురవడం, ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల కావడం వంటి కారణా లతో భద్రాద్రి జిల్లా భద్రాచలం వద్ద గోదావరికి వరద పోటెత్తిన విషయం విదితమే. క్రమేపీ పెరు గుతూ రెండో ప్రమాద హెచ్చరికను కూడా దాటి ప్రవహించింది. అయితే, మంగళ వారం ఉదయం 10 గంటల వరకు 51.60 అడుగులకు చేరుకున్న గోదావరి ప్రవాహం.. ఆ తరువాత రెండు గంటల పాటు నిలకడగా కొనసాగింది. 11 గంటల నుంచి గంటకు ఒక్కో అంగుళం చొప్పున తగ్గడం ప్రారంభించింది. రాత్రి 7 గంట లకు 50.10 అడుగులకు తగ్గింది. దీంతో భద్రాచలం పట్టణ వాసులతోపాటు చర్ల, దుమ్ముగూడెం మండలాల ప్రజలు ఊపిరి పీల్చుకు న్నారు. అయినప్పటికీ వరద ప్రవాహం ఇంకా రెండో ప్రమాద హెచ్చరిక దాటి ఉండడంతో అధి కారులు అప్రమత్తంగా ఉన్నారు.

**ఉదయం భద్రాచలంలోకి వరద నీరు..**

మంగళవారం ఉదయం వరకూ పెరుగుతూ వచ్చిన గోదావరి వరద ఉదయం వేళ భద్రాచలం పట్టణంలోకి ప్రవేశించింది. కరకట్ట పనులు చేసే ప్రాంతంలో స్లూయిజ్ నుంచి వరద నీరు పోటు వేసింది. దీంతో నీళ్లు పట్టణంలోకి

మిగతా 2 లో...

## మహిళల ఆర్థికాభివృద్ధికే మహిళా శక్తి

- మహిళా శక్తి పథకాన్ని విజయవంతంగా అమలు పరచాలి
- జిల్లాలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలి
- కలెక్టర్ జితేష్ వి. పాటిల్




*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 23, ప్రజాజ్యోతి*

ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మహిళా శక్తి పథకంపై అవగా హన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలు, మెప్మా సిబ్బంది, సెర్ప్ డిపిఎమ్ లు, పరిశ్రమల శాఖ అధికారులు బ్యాంక్ అధికారులకు మహిళా శక్తి పథకం పై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాను రాష్ట్రంలోనే మహిళా శక్తి కి ఆదర్శవంతంగా నిల పాలి అని అన్నారు. మహిళలకు జీవనోపాధి కల్పించాలని

మిగతా 2 లో...




# ఉమ్మడి జిల్లాకు... మొండి చెయ్యి...

2 లో..

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్... ఉమ్మడి జిల్లాకు కొంచెం తీపి.. కొంచెం చేదు.. అనే తరహాలో ఉంది. కొన్ని పథకాలకు భరోసా ఇవ్వగా, జిల్లాలో కీలకమైన సమస్యలకు మాత్రం మొండిచేయి చూపింది. ఏపీ పునర్విభజన చట్టంలో రూపొందించిన బయ్యారం ఉక్కు పరిశ్రమకు మళ్లీ నిరాశే మిగిలింది. ఈ సారి బడ్జెట్ లో జిల్లాకు మేలు చేకూరేలా బయ్యారం ఉక్కు పరిశ్రమ వంటి హామీలకు మోక్షం లభిస్తుందని అంతా భావించారు. అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల సమయంలో ప్రధాన పార్టీలు బయ్యారం ఉక్కు పరిశ్రమనే ఎజెండాగా తీసుకున్నారు. విభజన చట్టంలో ఏపీకి ఇచ్చిన హామీలు ఈ బడ్జెట్ లో నెరవేర్చినా... తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన పలు హామీల్లో కీలకమైన బయ్యారం ఉక్కు పరిశ్రమ విషయంలో ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు.

- ఊసేలేని బయ్యారం ఉక్కు పరిశ్రమ
- గోదావరి జల కాలుష్య నివారణకు నిధులేవీ?
- కొత్తగూడెం ఎయిర్పోర్టు ముచ్చటే లేదు..
- రైల్వే ప్రాజెక్టులకు ఒక్కపైసా కేటాయించలేదు..
- జాతీయ రహదారులకు మాత్రం నిధులు
- ఆయిల్ పామ్ ఉత్పత్తులకు
- కనీస మద్దతు ధర... రైతులకు ఊరట
- బడ్జెట్ కేటాయింపులపై భిన్న వర్గాల అసంతృప్తి

# శాంతించిన గోదావరి...

(మొదటి పేజీ తరువాయి...)

రావడం ప్రారం భించాయి. వెంటనే అధికారులు స్పందించి ఆ ప్రాంతాన్ని మట్టితో నింపడంతో ప్రమాదం తప్పింది. అలాగే, వరద కారణంగా భద్రాచలం నుంచి చర్ల, దుమ్ముగూడెం మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రహదారి పైకి నీరు చేరిన ప్రాంతాల్లో రాకపోకలను నియంత్రించడం కోసం అధికారులు బారికేడ్లను ఏర్పాటు చేశారు.

**ముంపు ప్రాంతాలకు వైద్య బృందాలు..**

వరదలు చుట్టుముడుతున్న నేపథ్యంలో వరద ముంపులో ఉన్న గ్రామాలకు వైద్య బృందాలు చేరుకున్నాయి. చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాల్లోని కొన్నిగ్రామాలను ఇప్పటికే వరదనీరు చుట్టుముట్టడంతో అక్కడ పారిశుధ్య లోపించే ప్రమాదం ఉన్నందున వైద్యబృందాలు అక్కడికి వెళ్లి వైద్య శిబిరాలను ఏర్పాటు చేశాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణులను ముందస్తుగా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

**వర్షాలు పడితే మళ్లీ పెరిగే ప్రమాదం..**

మరోసారి వర్షాలు అధికంగా కురిస్తే వరద మరోసారి పెరిగే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ముంపు గ్రామాల ప్రజలకు ముందస్తు సమా చారాలను ఇవ్వాలని స్థానిక అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికే మహిళా శక్తి



(మొదటి పేజీ తరువాయి...)

, వారిని ఆర్థికంగా బలోపేతం చెయ్యాలి అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాల్లో విజయవంతంగా అమలుపరచాలని తెలిపారు. మన జిల్లాలో అటవీ సంపద పుష్కలంగా ఉన్నదని దానిని సరైన విధంగా ఉపయోగించుకొని మహిళలు అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. మహిళా సంఘాలు వారు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ పైన అవగాహన ధైర్యం ఉంటేనే వారు విజయం సాధిస్తారని చెప్పారు. మహిళా సంఘాలు ఏర్పాటు చేసే చిన్న పరిశ్రమలు వాటి ద్వారా తయారయ్యే వస్తువుల మార్కెట్ ప్రజల అవసరమైన వస్తువులు చేయడం ద్వారా విజయం సాధించవచ్చని సూచించారు. సంఘాలు స్థాపించే చిన్న పరిశ్రమలు పూర్తి నాణ్యత పాటిస్తూ, ఆకర్షణీయమైన ముద్ర రూపొందించుకోవాలని సూచించారు. మహిళా సంఘాలు చిన్న పరిశ్రమలైన కూరగాయల పెంపకం మరియు అమ్మకం, బెకరీ, బ్యూటీపార్లర్, కర్రీ పాయింట్, కొబ్బరినూనె తయారీ కేంద్రాలు హోటల్స్ మరియు కంప్యూటర్ కోచింగ్ సెంటర్లు తదితర చిన్న పరిశ్రమలు స్థాపించడం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధిసాధించవచ్చని తెలిపారు. మహిళాసంఘాలద్వారాకూరగాయల పెంపకం మరియు వాటిని అమ్మకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. అలానే మన జిల్లాలో దొరికే ఇప్ప పువ్వు ఎన్నో పోషక విలువలకు తో కూడుకున్నదని బ్రెడ్, బిస్కెట్స్ తయారు చేయడం ద్వారా అందరికీ పోషక ఆహారం అందించడం మరియు మహిళలు అభివృద్ధి కూడా చెందవచ్చు అని తెలిపారు. మనం నిత్యం ఉపయోగించుకునే వస్తువులు తయారీ లేదా అమ్మకం ద్వారా అభివృద్ధి సాధించవచ్చు అని తెలిపారు. మన జిల్లా బోడ కాకరకాయ సాగుకు అనుకూలంగా ఉంటుందని ప్రస్తుతం మార్కెట్లో బోడ కాకరకాయ పావు కేజీ ₹ 100 ఉందని దానిని సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందటంతో పాటు మనం ఇతర ప్రదేశాలకు ఎగుమతి కూడా చేసే అవకాశం ఉందని దానిని మనం సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. రాగి, జొన్న, కొర్రలు, సామలు తదితర పోషక విలువలు ఉన్న ఆహారానికి మంచి డిమాండ్ ఉన్నదని వీటి ద్వారా నాణ్యమైన ఆహారాన్ని తయారు చేసి విక్రయించడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చును తెలిపారు. సంఘాలు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ లో ఎంత ఆదాయం వస్తుంది అనే అంచనా వేసుకోవాలని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు ఏదైనా చిన్న పరిశ్రమల స్థాపనకు కావలసిన శిక్షణ కూడా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలకు అవగాహన ఉన్న పరిశ్రమల ఏర్పాటుపై ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలు, మెప్మా సిబ్బంది, సెర్ప్ డిపిఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాకు మొండి చెయ్యి

*భద్రాద్రి కొత్తగూడెం, జులై 23, ప్రజాజ్యోతి*

కేంద్ర బడ్జెట్ వెనుకబడిన ప్రాంతాల జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు ప్రకటించింది. ఏపీలోని రాయలసీమ, ఉత్తరాంధ్ర వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇస్తామని ప్రకటించింది. అయితే ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు వెనుకబడిన జిల్లాల కోటాలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నిధులు వచ్చేవి. ప్రస్తుతం విడిపోయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా గిరిజన ప్రాంతంగా ఉంది. మావోయిస్టు ప్రభావిత జిల్లా. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం లేదా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు వెనుకబడిన ప్రాంతం కింద నిధులు కేటాయించాల్సి ఉంది. కానీ తెలంగాణలో ఏ జిల్లా పేరును ప్రస్తావించ లేదు.

**గోదావరి జలకాలుష్యం... జల మార్గం....**

మూడు దశాబ్దాల డిమాండ్ ఉన్న గోదావరి జలకాలుష్య, గోదావరి జలమార్గ ప్రాజెక్టులకు కేంద్ర బడ్జెట్లో ఎలాంటి ప్రకటన చేయలేదు. దక్షిణాదిలో కీలకమైన గోదావరి నది జల కాలుష్యానికి గురవుతోంది. ఈ నది పరీవాహక ప్రాంతంలోని పరిశ్రమల నుంచి వ్యర్థాలు గోదావరిలో కలుస్తున్నాయి. దీంతో గోదావరి జలకాలుష్య నివారణకు గతంలో ప్రతిపాదనలు జరిగాయి. కానీ నిధుల కేటాయింపు లేకపోవడంతో ఈ పథకం నిలిచిపోయింది. ఈ సారి బడ్జెట్లో కూడా గోదావరి జలకాలుష్య పథకానికి నిధులు కేటాయించలేదు. అలాగే భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని చర్ల నుండి ఏపీలోని రాజమండ్రి వరకు ఏలూరు బకింగ్హమ్ కాలువను కలుపుతూ జలరవాణ ప్రాజెక్టుకు కూడా ప్రతిపాదనలు జరిగాయి. కేంద్ర ఉపరితల రవాణ శాఖ ఈ జలమార్గాన్ని రూపొందించింది. కానీ ఈసారి కూడా జలమార్గానికి కేంద్రం నిధులు కేటాయించలేదు.

**కొత్తగూడెం ఎయిర్ పోర్టు కలేనా?**

తెలంగాణలో కొత్త ఎయిర్పోర్టుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ప్రకటన చేస్తుందని ఆశించినా ఇందుకు సంబంధించి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. హైదరాబాద్ తర్వాత తెలంగాణలో ఎక్కడా ఎయిర్పోర్టులు లేవు. భద్రాచల పుణ్యక్షేత్రం, పర్యాటక ప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్తగూడెం ఎయిర్పోర్టు ఏర్పాటుచేయాలని ఎంపీ రఘురాంరెడ్డి విజ్ఞప్తి చేశారు. అయినా బడ్జెట్లో హామీ లభించలేదు.

**నేషనల్ హైవేకు నిధులు**

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జాతీయ రహదారుల నిర్మాణానికి బడ్జెట్లో రూ.2.78లక్షల కోట్లు నిధులు కేటాయించారు. దీంతో జిల్లాకు సంబంధించి ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఖమ్మం–దేవరపల్లి, ఖమ్మం–కోదాడ, నిర్మాణం కానున్న ఖమ్మం–కురవి, నాగపూర్–అమరావతి జాతీయ రహదారులకు నిధుల కేటాయింపులు జరగబోతున్నాయి. దీంతో పనులు చురుగ్గా జరగనున్నాయి. అయితే రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి ప్రస్తా వన చేయలేదు. దీంతో కొవ్వూరు కొత్తగూడెం, సత్తు పల్లి కొండపల్లి, రామగుండం– భద్రాచలం, భద్రా చలం–పాండురంగా పురం, భద్రాచలం–కిరండోలకు ఈసారి కూడా నిధుల కేటాయింపు లేనట్లే అయింది.

**రైతులకు భరోసా**

కేంద్ర బడ్జెట్ రైతులకు భరోసా కల్పించింది. పీఎం కిసాన్ యోజన పథకం యధావిధిగా అమలు.. చేయడంతో పాటు నూనెగింజలు పండించే రైతులకు ప్రోత్సాహకాలు రాబోతున్నాయి. అయిల్పామ్తో పాటు పొద్దుతిరుగుడు, నువ్వులు, వేరుశనగ, తదితర నూనెగింజలు ఉత్పత్తి చేసే రైతులకు కనీస మద్దతు ధరతో పాటు రైతులకు అవసరమైన బీమా పథకాలు ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో ఆయిల్పామ్ సాగుచేసే రైతులకు కేంద్రం నిర్ణయం వల్ల కొంత ఊరట లభించనుంది. అలాగే బంగారం, సెల్ఫోన్ వంటి వస్తువులపై 15 శాతం పన్ను మినహాయింపులు ఇవ్వడం ద్వారా వీటి ధరలు తగ్గి విక్రయాలు పెరగనున్నాయి. పీఎం ఆవాస్ యోజన కింద ఏటా కోటి ఇళ్లు నిర్మించాలనే లక్ష్యంతో పదిలక్షల కోట్ల బడ్జెట్ కేటాయించింది. దీంతో జిల్లాలో ఇళ్లులేని పేదలకు ఈ పథకం కొంత లబ్ధి చేకూరనుంది. మహిళలకు, యువతకు నైపుణ్య శిక్షణ పథకాలు ప్రవేశపెట్టడం ద్వారా కొంత ఊరట లభించనుంది. దేశంలో ఉన్నత చదువులు చదివే వారికి రూ.10లక్షల రుణాన్ని ఈ వోచర్ ద్వారా రుణసదుపాయాన్ని 3 శాతం వడ్డీతో కల్పించబోతుంది. ఈ పథకం ద్వారా జిల్లాలో ఇంజనీరింగ్, పీజీ, మెడిసిన్ చదివే వారు తక్కువ వడ్డీతో రుణం పొందే అవకాశం ఉంది.

# వైద్యులు సకాలం లో విధులకు హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం, జూలై 23, ప్రజాజ్యోతి*

జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆకస్మిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓపి బ్లాక్ , పోస్ట్ ఆపరేటివ్ వార్డ్ , చిన్నపిల్లల ఓపీ, ఆరోగ్య మిత్ర, మందులు ఇచ్చే గది, పోస్ట్ నెటల్ వార్డు, రిసెప్షన్ లను తని ఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న రికార్డులను పరిశీలించిన కలె క్టర్ ప్రతి రోగి వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సకాలం లో విధులకు హాజరు కావాలని అధికారులకు సూచించారు. మాతా, శిశు ఆసుపత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు అవుతు న్నాయో అడిగి తెలుసుకున్న కలెక్టర్ , ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మరిన్ని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో కావలసిన సదుపాయాలు మరియు చేపట్టాల్సిన పనుల కు సంబంధించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, డాక్టర్ సరళ, డాక్టర్ వీరబాబు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ఎస్.కె సాబీర్ పాషా

*బూర్గంపాడు, జూలై 23, ప్రజాజ్యోతి :*



మండలం గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలను, నీట మునిగిన పంట పొలాలను, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాష జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ముత్యాల విశ్వనాథం పర్యటించారు. బుర్గంపాడు ముంపుకు గురవుతున్న వివిధ కాలనీలో తిరిగి వారికి భరోసా కల్పించారు. అలాగే పంట నష్టపోయిన పత్తిరైతుదారం. వెంకటరెడ్డి, అయిత. వీర్రాజు, రసాల.వెంకన్న మొదలగువారి నీట మునిగిన పత్తి చేను చూశారు. గోదావరివరదలవల్లనష్టపోయినరైతులకు, ప్రభుత్వం వారిని ఆదుకొని



వారికి న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే బూర్గంపాడు గ్రామాన్ని గత ప్రభుత్వం ఏమి పట్టించుకోకుండా నెల రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న చూసి చూడనట్లుగా వ్యవహరించారు. ఈ ప్రభుత్వమైనా వారికి న్యాయమైన ప్యాకేజీ ఇచ్చి, పల్లప్రాంతాల్లో ఉన్నవారికి ఎత్తైన ప్రదేశాలలో ఇల్లు కట్టించాలని కోరారు. అలాగే పొలాలకు నష్టపరిహారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని ,సిపిఐ పార్టీ తరపున కోరడమైనది. అలాగే పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో ఐటిసి మీద చాలామంది కార్మికులు ఆధారపడి జీవనం కొనసాగించడం వల్ల, వారికి కూడా అశ్వాపురం నుంచి సారపాక, బూర్గంపాడు వరకు కరకట్ట నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరావు, మండల సీనియర్ నాయకులు అలవాల సీతారామరెడ్డి, సుబ్బారెడ్డి నల్లజాల సత్యనారాయణ, జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, ముదిగొండ బాలకృష్ణ తోకల ఏడుకొండలు, పెరుగు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పై యాజమాన్యం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

### టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగెల్లి

*మణుగూరు, జులై 23, ప్రజాజ్యోతి*

మణుగూరు సింగరేణి ఏరియా కేపీ యూజి గని లో పేడే, పిహెచ్డి లలో అక్రమాలు జరుగుతున్నాయనే అంశాన్ని విలేఖరికి తెలియచేశాడనే నెపంతో గని నందు విధులు నిర్వహించే వెంకటేశ్వర్లు అనే దళిత కార్మికుడి పై గని యాజమాన్యం కక్ష్యగట్టి గని నందు జరిగిన ఓ ఘటనలో సదరు కార్మికుడినీ బాధ్యుడిని చేసి చార్జిషీట్ లు అందించి విచారణ పేరిట మానసికంగా వేధింపులకు, భయాందోళనకు యాజమాన్యం గురి చేస్తోందని ఏరియా టిబిజికెయస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి ఆరోపించారు. ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ గనిలో పనిచేసే కార్మికుల కోసం పెంచిన పేడే, పి హెచ్ డి లు గని లో అక్రమాలకు గురి అవుతుండే తీరును విలేఖరులకు సమాచారం ఇచ్చింది వెంకటేశ్వర్లు కార్మికుడు అనే అనుమానం తో గని యాజమాన్యం వెంకటేశ్వర్లు కార్మికుడు పై వ్యక్తిగత కక్ష్య పెంచుకుందని ఉద్దేశ్య పూర్వకంగా సంబంధం లేని ఓ ఘటనలో ఆయనను బాధ్యుడిని చేసి యాజమాన్యం ఛార్జి షీట్ లు అందించి కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అయన ఆరోపించారు. ఏరియా నందు, గని నందు అనేక చార్జి షీట్ లు ఏళ్లకు ఏళ్ళు పెండింగ్ లో ఉన్న వాటికి అరకొర ప్రాధాన్యత ఇస్తు వెంకటేశ్వర్లు కు ఇచ్చిన చార్జిషీట్ ల పైనే యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించి విచారణల పేరిట అయన వెంటపడడం కక్ష్య సాధింపు అవుతుందని తెలిపారు. షిఫ్ట్ లు మార్పు చేసి మరి గంటలు, గంటలు విచారణ పేరుతో వేధించడం వల్ల కార్మిక కుటుంబ సభ్యులు భయాందోళనకు గురి అవుతున్నారని ఆయన తెలిపారు. విచారణ చేపట్టే అంశంలో అనేక నిబంధనలు ఉన్నప్పటికీ ఆ నిబంధనలు తుంగలో తొక్కి విచారణ అధికారి, గని ప్రజేంటింగ్ అధికారి ఇద్దరు ఒక్కటై ఇచ్చిన చార్జి షీట్ లను బలపరచడానికి గని నందు పని చేసే కొంత మంది కార్మికులతో దొంగ సాక్ష్యాలు, దొంగ వాంగ్మూలాలు ప్రవేశ పెడుతూ మోసపూరిత కుట్రలకు తెర లేపుతూ వెంకటేశ్వర్లు కార్మికుడిని నష్ట పరిచే విదంగా దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నారని అయన ఆరోపించారు..సింగరేణి లో జరిగిన ఎంక్వయిరీ లో ఇప్పటి వరకు యాజమాన్యం వీడియో చిత్రీకరణ తో ఏ ఛార్జి షీట్ విచారణ నిర్వహించలేదని వెంకటేశ్వర్లు కార్మికుడు విచారణ లో మాత్రమే యాజమాన్యం వీడియో చిత్రీకరణ పెట్టడం వెనుక ఉన్న అంతర్యార్థాం ఏమిటో అర్థం కావడం లేదని దీని పైన యాజమాన్యం భారీ కుట్ర చేస్తున్నట్టు అయన అనుమానాలు వ్యక్తం చేశారు గతంలో కొండాపురం గని పి. ఓ ఆఫీస్ లో పని చేసిన రాకేశ్ అనే కార్మికుడు ప్రాజెక్ట్ ఆఫీసర్ మాటను వ్యతిరేకించి ప్రవర్తించాడనే నెపంతో ఆ అధికారి కక్ష్య కట్టి చార్జి షీట్ అందించి విచారణ పేరిట వేధించారని విచారణ జరిపిన అధికారుల తీరు, గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఒత్తిడి తాళలేకనే రాకేశ్ అనే కార్మికుడు పీవీ కాలనీ లోని తన నివాసం లో ఊరి వేసు కొని ఆత్మహత్యకు పాల్పడ్డడనే విమర్శలు సైతం ఏరియాలో ఉన్నాయని ఇప్పుడు వెంకటేశ్వర్లు కార్మికుడు పై యాజమాన్యం అదే తరహాలో కక్ష్య కట్టి విచారణ నిర్వహిస్తుందని విచారణ పేరిట కార్మికుడు వారి కుటుంబ సభ్యులకు ఏదైన నష్టం జరిగితే అందుకు పూర్తి భాధ్యత యాజమాన్యమే వహించాలని ఆయన తెలియ చేశారు.



## రైతు కుటుంబానికి ఆసరా రైతు భీమా

### రైతు భీమాను సద్వినియోగం చేసుకోండి

### ఏవో ఎస్ రఘు దీపిక

*జూలూరుపాడు, జూలై 23, ప్రజాజ్యోతి :*

రైతు బీమా పథకానికి అర్హులైన రైతులు ఈనెల 30వ తారీకు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని జూలూరు పాడు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ రఘు దీపిక ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలు పైబడి 59 సంవత్సరాల వయస్సు గల కొత్త వారు, లేదా నామిని చనిపోయిన వారు, నామిని చేర్పులు, మార్పులు లాంటివి జులై 30వ తారీఖు వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. అదే విధంగా ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు పొందిన రైతులు కూడా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. రైతు బీమా పథకం చాలా విలువైనదని, ఏ కారణం చేతనైనా రైతు చనిపోతే వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల బీమా ప్రభుత్వం అందిస్తుందని, తద్వారా ఈ పథకం రైతులకు ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. రైతు ఆధార్ కార్డ్, పట్టా పాస్ పుస్తకం, నామినీ ఆధార్ కార్డ్ ల జిరాక్సులు సంబంధిత క్లస్టర్ ఏ ఈ ఓ కి ఇచ్చి ఆన్లైన్ చేయించుకోవాలని కోరారు. కావున ఈ అవకాశాన్ని మండల రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





## పాఠశాలలకు బల్లలు, కుర్చీల వితరణ

*గుండాల, జులై 23, ప్రజాజ్యోతి;*

సిపి మొక్కజొన్న సీడ్స్ కంపెనీ ద్వారా మానాల వెంకన్న ప్రోత్బలంతో పాఠశాలలకు బల్లాలు, చైర్లు, విద్యార్థులకు పెన్నులు, కంబాక్సులు మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని జగ్గాయిగూడెం, పోతిరెడ్డిగూడెం, పాఠశాలలకు బల్లలు లేక విద్యార్థులు నేలపై కూర్చోవడానికి కూర్చుంటున్నారని తెలిసి సిపి కంపెనీతో మాట్లాడి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ అధ్యక్షులు మానాల వెంకన్న మాట్లాడుతూ పాఠశాలలకు అడిగిన వెంటనే బెంచ్ లను చైర్లను అందించిన సీడ్స్ కంపెనీకి కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలిపారు అడిగిన వెంటనే అందించడం ఆనందంగా ఉందని ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలకు తనతో పాటు కంపెనీల కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపి సీడ్స్ కంపెనీ తెలంగాణ ఇంచార్జ్ రాజశేఖర్ వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ పుల్లఖండం ఉపేందర్, అనుములు వెంకటేశ్వర్లు, మానాల ప్రణీత్, మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య ఆ పాఠశాలలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందించిన ఏజెన్సీ గౌడులు

*పినపాక, జులై 23, ప్రజాజ్యోతి :*

ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ ఫలాలు అందక, ఇన్సూరెన్స్ వర్తించక కొట్టుమిట్టాడుతున్న గౌడన్న దుస్థితి గుర్చి తెలుపుటకు నేడు సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ వినతి పత్రాన్ని అందించిన మారుమూల ప్రాంతమైన పినపాక, కరకగూడెం, మణుగూరు గౌడ సంఘీయులు. ఏజెన్సీ గ్రామాల ఆదిమ స్థిర నివాసులైన గౌడుల సమస్యలను గూర్చి 1950 –56 సంవత్సరంలో భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 342 ఐదవ షెడ్యూల్ సవరించిన చట్టం 108 / 1977 జీవో నెంబర్ 58 సీరియల్ నెంబర్ 7 ప్రకారం అనగా ప్రస్తుత జీవో 5 ప్రకారం ఏజెన్సీ ఏరియా గౌడులు షెడ్యూల్ తెగ( ఎస్టి ) గా మన గౌరవ రాష్ట్రపతి గారి సంతకం పొందుపరచనఅయినది. పై విషయం పై మేము గత కొంతకాలంగా పై అధికారులను మమ్ములను రెవిన్యూ ఎంక్వయిరీ ఇప్పించవలసిందిగా కోరుతూ ఏజెన్సీ గౌడ్ కి ఎస్టీ కుల ధ్రువీకరణ అందించాలని ఎంతో మంది అధికారులను వేడుకోవడం జరిగింది. అయినను మా గోడును ఆలకించినటువంటి వారు లేరని ఏజెన్సీలో మమ్ములను చిన్న చూపు చూడడం వల్ల ప్రభుత్వం నుండి గౌడ్ అన్నకు అందే పథకాలు మేము అందుకోలేకపోతున్నాంఅని .చెట్టు పైనుండి పడితే భరోసా లేకపోయే, ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రభుత్వం ఇస్తున్న ఇన్సూరెన్స్ అందుకునే పరిస్థితిలో లేని దుస్థితిలో మేము బ్రతుకుతున్నామని మా యొక్క ఆర్థిక స్థితిగతులను ఆలోచించి మా పిల్లల యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎన్నో ఏళ్లుగా మూలుగుతున్న ఏజెన్సీ గౌడ్ అన్నల సమస్యను పరిష్కరించాలని గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారిని కోరడం జరిగింది. నాటి ప్రతిపక్ష నాయకులు నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఆనాడు అసెంబ్లీలో ఏజెన్సీ గౌడులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి ఎస్టి కుల ధ్రువీకరణ పత్రమును ఇవ్వాలని కోరుతూ ఆనాడు గళం విప్పి మా సమస్యను ప్రస్తావించారు కాబట్టి నేడు మా సమస్యకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నాం. గౌరవ శ్రీ ముఖ్యమంత్రివర్యులు ఇనుముల రేవంత్ రెడ్డి గారు ఈ విషయంలో కొంచెం పెద్ద మనసు చేసుకొని ఏజెన్సీలో కొట్టుమిట్టాడుతున్న గౌడుల బతుకులు మార్చుట కొరకు ఏజెన్సీలో నివసిస్తున్న ప్రతి ఒక్క గౌడన్నకు ఎస్టి కుల ధ్రువీకరణ పత్రము అందేలా కృషి చేయాలని కోరడం జరిగింది. ఏజెన్సీ గౌడ్ అన్న సమస్య తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. మంత్రి గారికి సాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.కరకగూడెం గౌడ సంఘీయులు రావుల రవి గౌడ్, లీలా వాసు, చీకటి రామచంద్రయ్య, పినపాక మండల గోపాలరావు పేట గౌడ సంఘీయులు, కొంపెల్లి నాగేశ్వరరావు, కొంపెల్లి మల్లేష్ గౌడ్, చిర్ర కుమార్, జలగం కనకయ్య గౌడ్, జలగం శ్రీను, పాల్గొన్నారు.



## విద్యారంగానికి నిధులు కేటాయించాలి



*ఆళ్ళపల్లి, జులై 23,ప్రజాజ్యోతి;*

మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలను, కేజీబీవి సందర్శించడం జరిగింది ,ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే షాహిద్ మాట్లాడుతూ. విద్యారంగానికి ఈ ఏడాది బడ్జెట్లో కేంద్రం 10% రాష్ట్రం 30% నిధులు కేటాయించాలని, తద్వా రా దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య పరిరక్షణకు, ప్రభుత్వ విద్యా బలోపితం చేసే విధంగా నిధుల కేటాయింపులు ఉండాలాన్నారు, మోడీ ప్రభుత్వం గత 10 ఏళ్లుగా విద్యకు సరైన నిధులు కేటాయించలేదని ఈ సంవత్సరం అయినా అధికంగా నిధులు కేటాయించాలని అన్నారు, అదేవిధంగా తెలంగాణ వివజన హామీల ప్రకారంగా రాష్ట్రంలో ప్రతి జిల్లాకు నవోదయ పాఠశాల, ఐఐటీ, ఐఐఎం లాంటి విద్యాసంస్థలు తెలంగాణలో ఏర్పాటు చేయాల్సి ఉండగా చేయలేదని ఈ సంవత్సరమైనా ఆ దిశగా హామీల అమలు చేయాలని కోరారు ,అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిదిన్నరేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విద్యకు 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు , అదేవిధంగా ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని షాహిద్ డిమాండ్ చేశారు..... దేశంలో, రాష్ట్రంలో గాని విద్యా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నటువంటి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా విద్య హక్కులను సాధించుకునే విధంగా విద్యార్థులు పోరాడాలని ఆయన పిలిపిచ్చారు, అదేవిధంగా పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవి, ప్రభుత్వ పాఠశాలలో గత పాలకుల నిర్లక్ష్యంతో సమస్యల వసతి గృహాలుగా మారాయి .కొత్త ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలపై దృష్టిసారించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు .ఏఐఎస్ఎఫ్ గుండాల మండల కార్యదర్శి గంగాధరి వినయ్ పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### ముంపు ప్రాంత ప్రజలు సైతం అధికారులకు సహకరించాలి

### భద్రాచలం ఆర్డీవో దామోదర్



*బూర్గంపాడు, జూలై 23, ప్రజాజ్యోతి*

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 51.6 అడుగులకు మంగళవారం చేరుకుంది. దీంతో బూర్గంపాడు మండలంలోని లోతట్టు ప్రాంతాలకు వరద నీరు చేయడంతో వరద ప్రాంతాలను భద్రాచలం ఆర్డీవో దామోదర్ పర్యటించారు. మండల కేంద్రంలో పలు ఇండ్లలోకి వరద నీరు చేరడంతో అధికారులు అప్రమత్తమై ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు చర్యలు వేగవంతం చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. వసతులు గురించి వరద బాధితులకు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సారపాక, నాగినేనిప్రోలు, మోతె, ఇరవెండి గ్రామాల్లో పర్యటించి అక్కడున్న పరిస్థితులను గ్రామస్తులను, తహసీల్దార్ ముజాహిద్దీన్ని అడిగి తెలుసుకున్నారు. వరద పెరుగుదలపై అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంత ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. ముంపు ప్రాంత ప్రజలు సైతం అధికారులకు సహకరించాలని కోరారు. ఆయన వెంట తహసీల్దార్ ముజాహిద్, మండల అభివృద్ధి అధికారి జములారెడ్డి, రెవిన్యూ శాఖ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

## పాఠశాలలకు బెంచీలు, వాటర్ ప్యూరిఫేయర్, స్టేషనరీ వితరణ



**టేకులపల్లి, జూలై 23, ప్రజాజ్యోతి:**

గిరిజన ఏజెన్సీ ప్రభుత్వ పాఠశాలలో సిపి మొక్కజొన్న సీడ్స్ సహకారంతో స్థానిక నందిని ట్రేడర్ యాజమాన్యం నరసింహారావు ఆధ్వర్యంలో బుధవారం రెండు పాఠశాలలకు బెంచీలు, వాటర్ ప్యూరిఫయర్, స్టేషనరీ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రాయిగూడెం పాఠశాలలో 40మంది విద్యార్థులకు 8 బెంచిలు, ఒక వాటర్ ప్యూరిఫైయర్, స్టేషనరి కిట్లను, బర్లగూడెం పాఠశాలకు 12 బెంచీలు, ఒక వాటర్ ప్యూరిఫైయడ్, స్టేషనరీ కిట్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. సిఎస్ఆర్ ప్రోగ్రాంలో భాగంగా గిరిజన మారుమూల ప్రాంతాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యం కోసం బెంచీలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీ సీడ్స్ థాయిలాండ్ ప్రతినిధులు డిఎం బెజ్జంకి రాజ శేఖర్, నందిని ట్రేడర్స్ నిర్వహకుడు నాగినేని నరసింహారావు, పాఠశాల ఎచ్ఎం పి. వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు ఈసం అచ్చయ్య, కార్యదర్శి పాషా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్ష సప్తాహ్ లో విద్యార్థుల సామర్థ్యాల ప్రదర్శన



**టేకులపల్లి, జూలై 23, ప్రజాజ్యోతి:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు మంగళవారం శిక్ష సప్తాహ్ లో భాగంగా రెండవ రోజు మంగళవారం బొమ్మనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో వారి సామర్థ్యాలను, ప్రతిభను ప్రదర్శింప చేయడం జరిగింది. హెచ్ఎం, ఎం.జ్యోతిరాణి విద్యార్థులకు శిక్ష సప్తాహ్ యొక్క లక్ష్యాలను విశదీకరించారు. ఈనెల 29 వరకు జరగనున్న ఈ శిక్ష సప్తాహ్ లో భాగంగా ప్రతిరోజు జరిగే కార్యక్రమంలో ఈరోజు ఫౌండేషనల్ లిట్రసి అండ్ న్యూమరసి ప్రోగ్రాం ( ఎఫ్ఎల్ఎన్ ) ను జాతీయ విద్యా విధానం అమలులోకి వచ్చి నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర విద్యా శాఖలు ఇచ్చిన ప్రణాళిక ప్రకారం నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులతో నీతి కథలు కూడా చెప్పించారు. గణిత శాస్త్ర భోదనోపరికరాలు, ఉపయోగాలను వివరించారు.

## సియంపిఎఫ్ పాస్ పుస్తకాలు అందజేత



**ఇల్లందు, జులై 23, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు సోమవారం జియం జాన్ ఆనంద్ సియంపిఎఫ్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ 2022 సంవత్సరం వరకు ఒప్పంద కార్మికుల సియంపిఎఫ్ ఖాతా నందు జమ అయిన డబ్బులకు సంబంధించిన సియంపిఎఫ్ పాసు పుస్తకాలను అందజేయడం జరిగిందన్నారు. ఒప్పంద కార్మికులు అందరూ కూడా సియంపిఎఫ్ కట్టింగ్ అయ్యే విధంగా చూసుకోవాలని, దాని వల్ల కలిగే ప్రయోజనాలు ప్రతి ఉద్యోగి తెలుసుకోవాలని కోరారు. సియంపిఎఫ్ ఖాతా నందు ఉన్న మొత్తాన్ని ఉద్యోగులు తెలుసుకునే విధంగా నూతన విధానాలను అవలంబిస్తామని తెలిపారు. ఒప్పంద కార్మికులు హెచ్డిఎఫ్సి, స్టేట్ బ్యాంకు కల్పిస్తున్న ప్రమాద భీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, డీజీయం (పర్సనల్) జివీ. మోహన్‌రావు, డీజీఎం సివిల్ రవికుమార్, ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయ రెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, సాయి స్వరూప్, యూనియన్ నాయకులు లచ్చిరాం, యాదగిరి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముంపు బాధిత గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపండి

### అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా



**బూర్గంపాడు, జూలై 23, ప్రజాజ్యోతి**

గోదావరి వరదల ముంపు బాధిత గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపాలని మండలకేంద్రంలో అఖిలపక్ష ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ముంపు గ్రామాలైన బూర్గంపహాడ్, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, గొమ్మూరు, సారపాక, మోతే, ఇరవెండి గ్రామాలకు కుశాశ్వత పరిష్కారం కోరుతూ రాజకీయ అఖిలపక్షం ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ నుండి ముంపు ప్రాంతాలకు, శాశ్వత పరిష్కారం చూపించండి అంటూ నినదిస్తూ ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దారు ముజాహిద్ కు వినతి పత్రం అందించారు. స్పందించిన తాసిల్దార్ తమ న్యాయమైన డిమాండ్ ను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తానని అన్నారు ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ. ప్రభుత్వాలు మారుతున్న ముంపు బాధిత గ్రామ ప్రజల బతుకులు మారడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరకట్టల నిర్మాణం లేదా పోలవరం ప్యాకేజీతో బాధిత గ్రామ ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమ కార్యచరణ తీసుకుంటామని హెచ్చరించారు. గోదావరి వరదల కారణంగా వ్యాపారస్తులు రైతులు నష్టపోతున్నారని విచారం వ్యక్తం చేస్తూ బాధిత గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ముంపు బాధితుల సమస్యలు పరిష్కరించాలని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విన్నవించారు ప్రభుత్వాలు మారిన ముంపు బాధితుల గోడు పట్టించుకునే నాథుడే కరువయ్యారని విచారం వ్యక్తం చేస్తూ సమస్య పరిష్కరించే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. ముంపు బాధిత గ్రామాలకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం శాశ్వతంగా పరిష్కారం చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మంత్రి మాట నిలబెట్టుకోవాలి. ప్రస్తుత తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 2020 నెలలో వరదముంపు గ్రామాల పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు సమయంలో దీక్ష శిబిరాన్ని సందర్శించి ముంపు ప్రాంత గ్రామాలకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని మాట ఇచ్చారని నేడు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి పరిరక్షణ సమితి అధ్యక్షులు బూసిరెడ్డి శంకర్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు జెడ్పిటిసి సభ్యులు కామిరెడ్డి శ్రీలత, బిక్కసాని శ్రీను, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, కొనకంచి శ్రీనివాసరావు, చుక్కపల్లి బాలాజీ, భూపల్లి నరసింహారావు, వలదాసు సాలయ్య, ఈవిఆర్ టిడిపి నాయకులు తాళ్లూరి జగదీష్, బిజేపి నాయకులు బిజ్జం శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస గౌడ్ దామర శ్రీను సిపిఎం నాయకులు భక్తుల వెంకటేశ్వర్లు భయ్యా రాము, రాయల వెంకటేశ్వర్లు వర్తక సంఘం నాయకులు లక్కోజు విష్ణు గూడూరు వెంకన్న, స్థానికులు ఉపాధ్యాయులు లైక్ పాషా, సోహెల్ పాషా మాడిసెట్టి లక్ష్మణ్ దస్త గిరిమున్నా, సరఫరాజ్ అలీబాబా, కేసు పాక బిక్షాలరావు, ప్రభాకర్ ఆటో యూనియన్ నాయకులు రైతులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యారంగానికి బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

**ఇల్లందు, జులై 23, ప్రజాజ్యోతి:**



రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రవేశ పెడుతున్న బడ్జెట్ లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాందావత్ రమేష్‌బాబు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైన అధిక నిధులు కేటాయించి విద్యరంగానికి బలోపేతం చేయాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణా, రాష్ట్ర విభజన హామీలను కేంద్రం నుండి సాధించలేకపోయిందని ఆరోపించారు. రాష్ట్ర విభజన బిల్లులో ప్రతి జిల్లాకు నవోదయ విద్య సంస్థలను ఏర్పాటు చేయాలని, ఐఐటి, ఐఐఎం విద్య సంస్థలను కేంద్రం ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఈ సంస్థలను సాధించాలని కోరారు. రేపటి సమాజానికి విద్యార్థులే నిర్మాతలని, విద్యార్థులకు అన్ని విధాలుగా సహాకారం అందించాలన్నారు. కొన్ని బడులలో కనీసం మౌలిక సదుపాయాలు లేవని, ముఖ్యంగా మూత్రశాలలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో నివేదికలు తీసుకొని విద్యార్థులకు తగిన న్యాయ్యం చేయాలని, ఏజెన్సీలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, అందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలని డిమాండ్ చేశారు.

## మునగ ప్లాంటేషన్ తో తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం పొందవచ్చు

### - అదనపు కలెక్టర్ (ఎల్ బీ), డిఆర్డిఓ విద్యాచందన

**పాల్వంచ, జూలై 23, ప్రజాజ్యోతి :**



రైతులు మునగ ప్లాంటేషన్ వేసుకోవడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం పొందవచ్చునని అదనపు కలెక్టర్ (ఎల్ బీ), డిఆర్డిఓ విద్యాచందన సూచించారు. మంగళవారం పాల్వంచ మండల పరిధి బిక్కు తండా గ్రామ పంచాయతీలో గుగులోతు దాని రైతు పొలంలో నాటుతున్న మునగ ప్లాంటేషన్, అజ్మీర లక్ష్మ యూకలిప్టస్ ప్లాంటేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ.. మునగ ఆకులు, కాయలలో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని, అదే విధంగా మొక్క నాటిన 8 నెలలలోనే రైతుకి ఆదాయం రావడం ప్రారంభమవుతుందన్నారు. దీనికి ఉపాధి హామీ పథకం ద్వారా ఒక ఎకరానికి రూ.1,20,000 సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని, కాబట్టి దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నాగారం గ్రామపంచాయతీలో డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మీసేవ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, ఎంపీఓ బొగ్గ నారాయణ, ఏవో శంభో శంకర, హార్టికల్చర్ సూపర్వైజర్ రాజు, ఏపీవో పోరండ్ల రంగా, ఏపిఎం రాంబాబు, కార్యదర్శి సౌజన్య ఉపాధి హామీ సిబ్బంది రజిత, నాగేశ్వరావు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

### బీజేపీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కేవి రంగా కిరణ్

**కొత్తగూడెం, జులై 23, ప్రజాజ్యోతి**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడో సారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటి సారి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ వికసిత భారత్ లక్ష్యంగా ఉందని బీజేపీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కేవి రంగా కిరణ్ అన్నారు. భారత దేశాన్ని ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా బడ్జెట్ లో కేటాయింపులు చేయడం జరిగిందని రంగాకిరణ్ తెలిపారు. ఈ బడ్జెట్ లో ముద్ర రుణాల పరిమితిని 10 లక్షల నుండి 20 లక్షల వరకు పెంచడం జరిగిందని, నూతనంగా ఉద్యోగాల్లో చేరే యువతకు కేంద్ర ప్రభుత్వం 15 వేల ప్రోత్సాహకం అందించడం కోసం నిధులు బడ్జెట్ లో కేటాయించడమే కాకుండా మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి, నైపుణ్యం, సమగ్ర వనరుల అభివృద్ధి, పట్టణ అభివృద్ధి వంటి రంగాలకు భారీగా నిధులు కేటాయించారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం పని చేస్తుందని అని తెలిపారు. అదే విధంగా భారీగా ప్రధాన మంత్రి అవాస యోజన ద్వారా ఇండ్లు, గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామాల్లో రోడ్లు నిర్మాణం కోసం నిధులు కేటాయించారని ఆయన తెలిపారు.

# రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చెయ్యాలి

**-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్**

*కొత్తగూడెం, జూలై 23, ప్రజాజ్యోతి*




రెండవఏఎన్ఎంలనుబేషరతుగాపర్మి నెంట్ చేయాలి,పని ఒత్తిడి తగ్గించాలి. పిఆర్సి బకాయలు వెంటనే చెల్లించాలి. భీమా సౌకర్యం కల్పించాలి. కొత్త గూడెం : తెలంగాణ రాష్ట్రంలో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం లో రెండవ ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్నటు వంటి వారిని భేషరతుగా పర్మనెంట్ చేయాలని ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. గత brs ప్రభుత్వం హయాంలో సమ్మె సందర్భంగా చర్చల్లో భాగంగా ఉద్యోగాలను పర్మి నెంట్ చేస్తాం అని లేదా గ్రాస్ శాలరీ ఇవ్వడం, పని ఒత్తిడి తగ్గించాలి అనేదా నిపై ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది కానీ ఇంతవరకు ఆ కమిటీ సమావేశమైంది లేదు ప్రస్తుతం ప్రభుత్వంసమస్యలపైనోరు మేదపటం లేదు అని సమ్మె సందర్భంగా ఈ నాటి మంత్రులు ప్రతి పక్ష హోదాలో వచ్చి ఎఎన్ ఎం లను కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక పర్మినెంట్ చేస్తాం అన్న హామీ మర్చిపోయారా అని ప్రశ్నిచ్చారు, తక్షణమే ప్రభుత్వం ఉద్యోగులగా మార్పు చెయ్యాలి అని. గ్రాడ్యూటీ, పెన్షన్,కారుణ్యనియామకాలు.చేపట్టాలని. ట్రాన్స్ఫర్ లు జరపాలి అని పదోన్నతి కి అవకాశం ఇవ్వాలి అని కోరినారు. ఈ సమావేశం లో యూనియన్ జిల్లా అధ్యక్షులు బానోత్ పార్వతి. కార్యదర్శి ప్రియాంక. జ్యోతి. . పుష్ప, రాములమ్మ, పద్మజ, అరుణ. దేవిక. అరుణ కుమారి. రాదా, రాణి, కౌసల్య. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సంతాప సభ, విప్లవ వీరుడికి జోహార్లు

*చర్ల, జులై 23, ప్రజా జ్యోతి:*



చర్లమండలం మొగళ్లపల్లి గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొండ కౌశిక్ మాట్లాడుతూ ఐదు దశాబ్దాల విప్లవ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్నకి ఉద్యమ జోహార్లు అన్నారు. ఎన్నో నిర్బంధాలను, బెదిరింపులను ధిక్కరించిన విప్లవ నాయకుడు రాయల చంద్రశేఖర్ , ఎన్నో పోరాటాలు చేసి వేల ఎకరముల పోడు, బంజార, భూములను గిరిజనులకు , గిరిజ నేతలకు , పంచిపెట్టిన ఘన చరిత్ర అని తెలిపారు. గిట్టిబాట ధర కోసం అనేక ఉద్యమాల్లో క్రియాశీల పాత్ర పోషించారు. ఆయన మన మధ్య లేకపోవడం పార్టీకి , ప్రజలకు తీవ్ర మైన నష్టంగా తెలిపారు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని ,ఈనెల 28వ తారీఖున కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సంతాప సభ ఖమ్మంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మెహమదా, పున్నారావు, వరలక్ష్మి, నాగలక్ష్మి, ముత్యాలు ధనలక్ష్మి, సత్యవతి, అరుణ ,సమ్మక్క, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలి

**- రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

*పాల్వంచ, జూలై 23, ప్రజాజ్యోతి :*



గత పది రోజులుగా తీవ్ర వర్షాలతో రైతులు వేసుకున్న పంటలు కొట్టుకు పోయాయని, అధికారులు నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, రైతాంగాన్ని ఆదుకోవాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాల్వంచ మండలం పరిధి లోని కిన్నెరసాని పరివాహక ప్రాంతాలైన రంగాపురం, నాగారం కాలనీల లో రైతులు వేసుకున్న వరి, పత్తి పంటలు కొట్టుకుపోయాయి. ఆ ప్రాంతం రైతులు, ప్రజాప్రతినిధులు కొత్వాల దృష్టికి తీసుకువెళ్ళగా స్పందించిన ఆయన వ్యవసాయ శాఖా అధికారుల తో కలిసి పర్యటించారు. కొట్టుకుపోయిన వరి, పత్తి పంటలను పరిశీలించారు. కొత్వాల మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖా, రెవెన్యూ శాఖల అధికారులు మండలంలో పర్యటించి, పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగం సంక్షేమానికి కట్టుబడి వున్నదని, అధికారులు నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, నివేదికలు పంపడంలో అలసత్వం లేకుండా, వెంటనే ప్రభుత్వానికి నివేదికలు పంపాలని కొత్వాల కోరారు. నాగారం కాలనీలో వరి నాట్లు వేస్తున్న గిరిజన మహిళల తో కలిసి కొత్వాల వరి నాటు వేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖా అధికారి పి.శంభో శంకర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల అధ్యక్షుడు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు బాదర్ల జోషి, పాబోలు నాగేశ్వరరావు, గండు భరత్, అజ్మీరా రమేష్, భూక్యా ప్రసాద్, జి.శంకర్, బానోత్ వీరన్న, తేజావత్ భద్రు, పెండ్లి రామిరెడ్డి, తేజావత్ సురేష్, బానోత్ మాంచ, బానోత్ బీముడు, జగన్నాధపురం మాజీ ఉప సర్పంచ్ పాటి వీరభద్రం, జి.వీరు, సతీష్, కృష్ణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ ప్రాజెక్టును రోళ్లపాడుకు తీసుకువచ్చేందుకు అఖిలపక్షం పోరాటం

*టేకులపల్లి, జూలై 23, ప్రజాజ్యోతి:*



సీతారామ ప్రాజెక్టును రోళ్లపాడుకు తీసుకొచ్చేందుకు అఖిలపక్షం పోరాటం చేస్తుందని నాయకులు లక్కీనేని సురేందర్ రావు, బొమ్మెర్ల వరప్రసాద్, బోడా బాలు నాయక్, ఈసం నరసింహారావు, రాంచంద్ నాయక్, బానోతు ఉక్ల నాయక్, కల్తీ సత్యనారాయణ, శివ లు పేర్కొన్నారు. మంగళవారం జరిగిన అఖిల పక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టును మరల రోళ్లపాడుకు తీసుకు వచ్చేందుకు అలుపుయెరగని పోరాటం చేస్తామన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఇల్లందు నియోజకవర్గంతో పాటు టేకులపల్లి మండలం మొత్తం సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు సురేష్, దేవ్సింగ్, బర్మావత్త శివ కుమార్, భూక్యా బాలకృష్ణ, భూక్యా లాలూ నాయక్, కుమ్మరి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి : పోనిశెట్టి



*పాల్వంచ, జూలై 23, ప్రజాజ్యోతి :*

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు విస్తృత ప్రచారం నిర్వహించి, అవగాహన కల్పించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు జిల్లా వైద్యాధికారులను కోరారు. మంగళవారం సీజనల్ వ్యాధులపై డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయంలో బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మండలాలు, పట్టణాల్లో వర్షాకాలంలో వచ్చే వరదల వలన పారిశ్యుద్య లోపించి ప్రజలు అనేక రకాల రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ఈ సీజన్ లో టైఫాడ్, మలేరియా, డెంగ్యూ డయేరియా, వైరల్ ఫీవర్ లు రాకుండా అన్ని ప్రాంతాలలో పారిశుద్ధ కార్మికులతో శుభ్రం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్, లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్, విజయ్, ఖమూరుద్దీన్ పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలని నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్

**కీలక రంగాలైన ఈజీఎస్ పథకాన్ని నిర్వీర్యం చేసే బడ్జెట్**

**ఉపాధి కల్పన, ఎరువులు, ఆహార సబ్సిడీలకు కోతపెట్టడం దారుణం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



*కొత్తగూడెం, జులై 23, ప్రజాజ్యోతి*

కేంద్ర ఆర్ధికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్ర నిరాశపర్చిందని, ఇది కక్షసాధింపు చర్యేనని సిపిఐ జిల్లాకార్యదర్శి ఎస్కెసాబీర్ పాషా అన్నారు. కేంద్రబడ్జెట్టుపైఅయనస్పందిస్తూ విభజన హామీల్లో భాగమైన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటును ఎప్పటినుంచో తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని, వాటికి నిధులు ఇవ్వకుండా మొండిచేయి చూపారన్నారు. పోలవరం ప్రాజెక్టుపై మక్కువచూపిన కేంద్రం తెలంగాణలోని పాలమూరు–రంగారెడ్డి ఇరిగేషన్ ఎలాంటి నిధులివ్వకుండా అన్యయం చేశారని అన్నారు. విద్యారంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని విద్యారంగ నిపుణుల, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేవలం 3.25శాతం నిధులు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. కీలకమైనరంగాలైన ఉపాధికల్పన, ఎన్ఆర్ఇజిఎస్, ఆహారసబ్సిడీ, ఎరువులసబ్సిడీపై భారీ కోతలు విధించారని, గత ఏడాదికంటే ఎన్ఆర్ఇజిఎస్ పథకానికి రూ.4,806కోట్లు, ఆహార సబ్సిడీకి రూ.66,750 కోట్లు, ఎరువుల సబ్సిడీకి రూ.87,000కోట్లు, ఉపాధి కల్పనకు రూ.433కోట్లు కోతపెట్టి రైతులను, పేదలను, కూలీలను, నిరోద్యోగ యువతను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. అధికారాన్ని పదిలం చేసుకునేందుకు ఎన్డీయే పాలిత రాష్ట్రాలకు భారీ కేటాయింపులు చేసి, విపక్ష పాలిత రాష్ట్రాలకు మొండిచేయి చూపిందని ఆరోపించారు. కేంద్రబడ్జెట్టులో అన్యాయం జరుగుతున్నా రాష్ట్రానికి చెందిన బిజెపి మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ నోరుమెదపకపోవడ సిగ్గుచేటని విమర్శించారు.

## రాయల చంద్రశేఖర్ ఆశయ సాధన కోసం పోరాడుదాం



**ములకలపల్లి, జూలై23, ప్రజాజ్యోతి:**

పేదలపక్షపాతిసమసమాజస్థాపనకైపోరాడే,విప్లవయోధుడురాయలచంద్రశేఖర్ఆశయసాధనకోసం ప్రజలందరూఐక్యంగాపోరాడాలనిసిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యవర్గ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలో ముత్యాలంపాడు గ్రామంలో ఆ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రాయల చంద్రశేఖర్ సంతాప సభను నిర్వహించారు. ఈ సభకు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ హాజరయ్యారు. ముందుగా రాయల చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ 50 ఏళ్లు విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎనలేని త్యాగం చేశారని ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాయల పెద్దనాన్న, వెంకటనారాయణ, సహోదరుడు రాయల సుబోష్ చంద్రబోస్ అడుగుజాడల్లో నడుస్తూ, 50 ఏళ్ళు పాటు విప్లవోద్యమం లో కొనసాగారని తెలిపారు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ నమ్మిన సిద్ధాంతం, ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, మండల నాయకులు కల్లూరి పద్మ, ఈసం బాబురావు, కారం బాలరాజు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈసం అశోక్, నాయకులు పొడియం రాజు ఈసం శివ, రామకృష్ణ, విజయ్, మడకం నాగేష్, పుల్లయ్య, పెనుబల్లి ముత్యాలరావు, సున్నం ముత్తాలరావు, మడివి సీతారాములు, తాటి నాగేష్, కుంజా రంగారావు, ఈసం బాలరాజు, రాజారావు పాల్గొన్నారు.

## మా పంచాయతీని పట్టించుకోండి... మహాప్రభో

**జూలూరుపాడు, జులై 23, ప్రజాజ్యోతి**



అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యంతో పాలన గాడితప్పింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, క్షేత్రస్థాయిలో పట్టింపు లేకపోవడంతో.. పల్లెలు సమస్యల వలయంలో చిక్కుకుంటున్నాయి. జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామస్థులకు సమస్యలు శాపంగా మారాయి. భరించలేని దుర్గంధం, చిత్తడిగా మారిన బురద రోడ్లు, అసంపూర్తి పనులు వ్యాధులకు ఊతమిస్తోంది. సమస్యలు నిత్యకృత్యంగా కళ్లెదుటే సాక్షాత్కరిస్తున్నా.. పరిష్కార మార్గానికి మోక్షం లేకుండా పోయింది.

### దోమలకు నిలయంగా..

గ్రామంలో ఎక్కడి సమస్యలు అక్కడనే తిష్ట వేశాయి. వానాకాలంలో చేపట్టాల్సిన ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో.. 14 వీధుల్లోని స్థానికులను దుర్గంధం వెంటాడుతోంది. నివాసాల చెంతనే మురుగునీరు పేరుకుపోయి దోమలకు నిలయంగా మారుతున్నా.. పట్టించుకోవడం లేదు. పారిశుధ్యలోపం తాండవిస్తున్నా.. పాలకవర్గం, అధికారుల చర్యలు శూన్యం. క్షేత్రస్థాయిలో ప్రణాళిక లేకపోవడంతో రహదారులు బురదమయంగా మారాయి. ఏ వీధికి వెళ్లినా.. చిత్తడి రోడ్లు దర్శనమిస్తున్నాయి. మోస్తరు వర్షానికే అధ్వాన్నంగా తయారై నడవలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. రూ. లక్షలు ఖర్చు చేసి సిమెంట్ రోడ్లు నిర్మించినా.. ఆనవాళ్లు లేకుండా పోయాయి. ఆ దారులన్నీ.. బురదతో నిండుకుని ఉన్నాయి. ద్విచక్రవాహనంపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. డ్రైనేజీలు సైతం పూడికతో నిండినా.. పట్టించుకునేదిక్కులేకుండాపోయింది అని మంగళవారం ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల అధ్యక్షులు సుమన్‌నాయక్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు చోహాన్ , నరేష్‌నాయక్ పాల్గొన్నారు.



# ఆపద అంటే చాలు అండగా ఉంటాం

### ప్రభుత్వం త్వరగా స్పందించి నష్టపరిహారం అందించాలి

### ఇంట్లో కూర్చోను ప్రజలతోనే ఉంటా... మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**అశ్వారావు పేట, జూలై 23, ప్రజాజ్యోతి:**

ఓడిపోయానని, అధికారానికి దూరంగా ఉన్నానని ఇంట్లో కూర్చొనని, ప్రజలకు ఆపద వస్తే వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు అన్నారు. మంగళవారం పెదవాగు ప్రాజెక్టును పరిశీలించిన ఆయన వరద ముంపు బాధితులను పరామర్శించారు. సుమారు 61 కుటుంబాలకు రూ.15వందల రూపాయలు విలువ గల నిత్యవసరలను ముఖ్య నాయకులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యం వల్లే రైతాంగానికి ఇంత తీవ్రనష్టం జరిగిందని ముందుగా జాగ్రత్తపడి ఉంటే ఇంత విపత్తు జరిగి ఉండేది కాదన్నారు. ప్రమాదం పగలు జరిగింది కాబట్టి సరిపోయింది కానీ అదే రాత్రి పూట జరిగితే ఊహకందని నష్టం జరిగేదన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పారిశుద్ధ్య పనులు నిర్వహించి నష్టపోయిన రైతులను ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలానే కొత్తూరు గ్రామంలో కరెంట్ షాక్ తో మృతి చెందిన మురళి కుటుంబ సభ్యులను పరామర్శించే ఆర్థిక సహాయం అందించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు ఫోన్ చేసి నష్టపరిహార అంచనాలను త్వరగా సిద్ధం చేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. అవసరమైతే బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లి పెద్ద వాగు సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించేలా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ మూర్తి పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకన్నబాబు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్ సీనియర్ నాయకులు జూపల్లి రమణారావు, తాడేపల్లి రవి, సత్యవరపు సంపూర్ణ, కాసాని చంద్రమోహన్, బుచ్చిబాబు, స్థానిక నాయకులు పుట్టా సత్యం ,అమీర్, సాయిల సత్యం తదితరులు పాల్గొన్నారు.





# "రక్షణ" భటులు రహదారి పై గుంతలను పూడ్చిన ఎస్సై రాజశేఖర్





**ములకలపల్లి, జూలై 23, ప్రజాజ్యోతి:**

మండల పరిధిలోని కొత్తగంగారం అటవీ ప్రాంతంలో దమ్మపేట, పాల్వంచ ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గోతులను మంగళవారం ఎస్సై రాజశేఖర్ పూడిపించారు. పాల్వంచ నుంచి దమ్మపేటకు వెళ్లేందుకు ఇదొక్కటే ప్రధానరహదారి గత వారం రోజులుగా కురుస్తున్న ఎడతెరపి లేని వానలకు పెద్ద పెద్దగోతులు ఏర్పడి ప్రమాదభరితంగా తయారయ్యాయి. మోకాళ్ళలోతు ఏర్పడిన ఈ గోతులలో వాహనాలు పడి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితిపై స్పందించిన ఎస్సై రాజశేఖర్ తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని స్థానికుల సహాయంతో సిమెంటు, కంకర తీసుకువచ్చి గోతులను పూడిపించారు . సంబంధిత శాఖ అధికారులు సైతం అంటిముట్టనట్టుగా వ్యవహరించగా తనకు సంబంధించిన విషయం కాకపోయినప్పటికి తానే స్వయంగా పాల్గొని గోతులను పూడ్చి ప్రమాదాలు జరగకుండా ఎస్సై చూపిన చొరవకు మండల వాసులతో పాటు వాహనదారులు అభినందిస్తున్నారు.

## ఘనంగా దొండపాటి జన్మదిన వేడుకలు

### దొండపాటి యువ సేన ఆధ్వర్యంలో రోగులకు పండ్లు యాచకులకు భోజనం ఏర్పాటు.

**జూలూరుపాడు, జులై 23, ప్రజాజ్యోతి**

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మండల కేంద్రానికి చెందిన దొండపాటి వాసు జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు దొండపాటి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాల్లో దొండపాటి వాసు జన్మదినం సందర్భంగా కేకులు కట్ చేసి పేద ప్రజలకు పంపిణీ చేశారు. దొండపాటి వాసు తన శేషా జీవితంలో ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తంబర్ల పుల్లారావు, ఇడుపుల రాజు , సముద్రాల పవన్ కుమార్, ఇసంపల్లి నాగరాజు, షేక్ ఖుడెన్ ,మోదుగు రామకృష్ణ, పనితి .వెంకటేశ్వర్లు , తంబర్ల నరేష్,నలగట్ల దామోదర్,జెర్రిపోతుల విజయ్,దేవరకొండ పవన్,మోదుగు శివ,మంద వికాస్,సూర్యం, చరణ్,పండు తదితరులు పాల్గొన్నారు .




## ప్రమాదాల నివారణకై బారికేట్లు ఏర్పాటు

**జూలూరుపాడు, జులై 23 ప్రజా జ్యోతి**

జూలూరుపాడు లో రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని జూలూరుపాడు సీఐ ఇంద్ర సేనరెడ్డి సూచించారు. ఖమ్మం – భద్రాచలం జాతీయ రహదారిపై జూలూరుపాడు పోలీసులు బారికేట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జూలూరుపాడు సిఐ ఇంద్ర సేనరెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా డ్రైనేజ్ కాలువలపై నిర్మించిన రేకుల షెడ్లు, నేమ్ బోర్డులను తొలగించాలని తెలిపారు. నిబంధనలు పాటించని దుకాణాల యజమానులపై చర్యలు తీసుకోవడం తప్పదన్నారు. రద్దీగా ఉండే ప్రాంతాలను గుర్తించి బారికేట్లను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా ఈ చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలకు తావివ్వకుండా, సురక్షిత ప్రయాణం జరిగేందుకు జూలూరుపాడు ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి వెంట జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ మరియు పోలీస్ సిబ్బంది.



## తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపించిన కేంద్రం

**చర్ల, జులై 23, ప్రజాజ్యోతి:**



ఎన్డీఏ కూటమి సంకీర్ణం, ప్రభుత్వం కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో వివక్షత తగదని, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి 35 శాతం ఓట్లతో, ఎనిమిది ఎంపీ సీట్లు ఇచ్చి, కేంద్రంలో ఎన్డీఏ కూటమి ఏర్పాటుకు క్రియాశీల పాత్ర పోషించిన తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వం. రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో ఎన్డీఏ కూటమి వివక్షత చూపించడం సరైన పద్ధతి కాదని, బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, మెట్రో విస్తరణకు, పాలమూరు ఎత్తిపోతలకు నిధులు, మూసి అభివృద్ధి పూసే లేదు, తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వం. ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యుల బడ్జెట్, కాదు సంపన్నుల బడ్జెట్ ఇది. తెలంగాణ రాష్ట్రానికి నిధులు తేవడంలో బిజెపి ఎంపీలు విఫలమయ్యారని కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి పై తెలంగాణ ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## నిరుపేదలకు నిత్యవసర వస్తువులు సహాయం చేయండి : గద్దల రమేష్

**పాల్వంచ, జూలై 23, ప్రజాజ్యోతి:**



గత వారం రోజులగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రోజు కూలీ పనులకు వెళ్లే వారు పనిలేక వర్షాలు కారణంగా ఇంట్లో వుంటు ఇబ్బందులకు గురవుతున్న నిరుపేద ప్రజలను గుర్తించి గ్రామాలలో వారికి మానవ దృక్పథంతో అవసరమైనటువంటివి నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ మంగళవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. మరో మూడు, నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖా హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బలహీనంగా వున్న చెరువులు, వాగులు, కుంటలు తెగే ప్రమాదం ఉందని, ఆ ప్రాంతాలకు వెళ్లొద్దన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలన్నాని కోరారు. వర్షాలతో రహదారుల గుంటల్లో నీరు నిండి, వాహనదారులకు కనిపించకపోవడంతో ప్రమాదాలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున అధికారులు పరిసరాలను పరిశుభ్రంగా వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య అధికారులు చికిత్సకు అవసరం అయ్యే మందులు గ్రామాల్లో అందుబాటులో ఉంచాలని కోరారు.

## విఎల్ఈ లను ప్రభుత్వం ఆదుకోవాలి

**టేకులపల్లి, జూలై 23, ప్రజాజ్యోతి:**



విఎల్ఈ లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కామన్ సర్వీస్ సెంటర్ సొసైటీ జాయింట్ సెక్రెటరీ ధారావత్ సాయి కృష్ణ కోరారు. మంగళవారం మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కామన్ సర్వీస్ సెంటర్ లు ప్రతి గ్రామం, పట్టణాల్లో ఇంతకు ముందు నుంచే నడుస్తున్నాయన్నారు. సరైన ఆదరణ లేక సెంటర్ లు నడవక చాలామంది ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వి.ఎల్ఈ కుటుంబాల పోషణ భారమైన పరిస్థితి ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు. విఎల్ఈల కుటుంబాలు బాగుండాలంటే రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి రాష్ట్రానికి సంబంధించిన ఆన్లైన్ సేవలు విఎల్ఈ లకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సిఎస్సి లో రాష్ట్ర సర్వీస్ లో అనుసంధానం చేసే విధంగా రాష్ట్ర కమిటీ బాగా స్వామ్యంగా ముందుకెళ్తామని తెలిపారు.

# శాంతించిన గోదారమ్మ





### ఉదయం అమాంతం పెరిగి మధ్యాహ్నం నుండి స్వల్ప తగ్గుదల

### రాత్రి 9:00 గంటలకు 50 అడుగులు

**బూర్గంపాడు, జూలై 23, ప్రజాజ్యోతి**

వరద గోదారి సోమవారం సాయంత్రం రెండో ప్రమాద హెచ్చరిక దాటి పెరుగుతూ మంగళవారం ఉదయానికి 51.8 అడుగులకు వేగంగా పెరుగుతూ వచ్చింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అధికారులు స్థానిక కాంగ్రెస్ నాయకులు అప్రమత్తతతో వ్యవహరించి బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలలోని మూడు కుటుంబాలను మండల కేంద్రంలోని పునరావాస కేంద్రానికి తరలించారు . తాసిల్దార్ ముజాహిద్ ఎంపీడీవో జమలారెడ్డి, ఎస్సై రాజేష్ లు మండల వ్యాప్తంగా ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని మూడు కుటుంబాలను మాత్రమే కేంద్రాలకు తరలించారు వీరిని తరలించేందుకు స్థానిక గ్రామపంచాయతీ ఈవో సమ్మయ్య తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు గుండె వెంకన్న బృందం సహకరించారు. కాగా గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని. మండలంలోని బూర్గం పహాడ్, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, సారపాక, ఇరవెండి, మోతె గ్రామాల్లోని లోతట్టు ప్రాంత వాసులు పెరుగుతున్న గోదావరి వరదతో ఇల్లులు ఖాళీ చేసి సామాగ్రితో పునరావాస తరలి వెళ్లేందుకు సిద్ధంగా ఉండడం తో మధ్యాహ్నం నుంచి స్వల్పంగా తగ్గుతూ రావడంతో అధికారులు లోతట్టు ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు . సోమవారం రాత్రి 50 అడుగుల వరకు తగ్గుతూ వచ్చింది రెండో ప్రమాదం హెచ్చరిక కొనసాగుతుండడంతో గత అనుభవాల దృష్ట్యా ఎగువ ప్రాంతాల నుండి వరదనీరు చేరితే పెరిగే అవకాశం ఉండొచ్చని అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు. మండలంలోని బూర్గంపహాడ్ సారపాక – రెడ్డి పాలెం గ్రామాల మధ్య ఉన్న రహదారిపై ఉదయం గోదావరి వరద చేరుకోవటంతో ఎస్ఐ రాజేష్ పోలీస్ సిబ్బంది తో ఆయా ప్రాంతాలలో భారీకేట్లు ఏర్పాటుచేసి రాకపోకలను నిలిపివేశారు. దీంతో బూర్గంపాడు నుంచి భద్రాచలం వెళ్లే ప్రజలు, ప్రయాణికులు బూర్గంపాడు, మోరంపల్లి బంజర, లక్ష్మీపురం, మణుగూరు క్రాస్ రోడ్డు, మీదుగా భద్రాచలం వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మధ్యాహ్నం నుంచి వరద నీరు తగ్గడంతో సాయంత్రం నుండి పోలీసులు రాకపోకలు పునరుద్ధరించారు . కాగా పూర్తిస్థాయిలో వరద నీరుతగ్గకపోవడంతో భారీ వాహనాలను మొరంపల్లిబంజర మీదుగానే తరలించేలా ఎస్ఐ రాజేష్ చర్యలు తీసుకున్నారు .

## రాయల చంద్రశేఖర్ సంతాప సభ ను జయప్రదం చేయండి

### సంతాప సభ గోడ పత్రికలను ఆవిష్కరించిన

### జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు ,బానోత్ ధర్మ

**జూలూరుపాడు ,జులై 23 ప్రజాజ్యోతి**



ఇటీవల కాలంలో అకాల మృతి చెందిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాయల చంద్రశేఖర్ సంతాప సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు ,బానోత్ ధర్మ లు కోరారు. మంగళవారం జూలూరుపాడు మండల కేంద్రంలో ఈనెల 28న ఖమ్మంలో పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సంతాప సభ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంతాప సభలో పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, రాష్ట్ర కార్యదర్శి పి రంగారావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రమ, కె.జి. రామ్ చందర్, కెచ్చల రంగయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, జి. వెంకటేశ్వరావు, చిన్న చంద్రన్న, ప్రభాకర్, కృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సంతాప సభలో పార్టీ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు రాయల సిద్దు, మంన్ద్రాజుల కృష్ణయ్య, కల్లోజి నరేష్ వీరు పాల్గొన్నారు.

## పాఠశాలకు ట్యూబ్ లైట్లు వితరణ



**బూర్గంపాడు, జూలై 23, ప్రజాజ్యోతి:**

మండల పరిధిలోని మొరపెల్లి బంజర జిల్లా ఉన్నత పాఠశాలకు గ్రామ పౌరులు 20 ఫ్యాన్లు వితరణ చేశారు. పచ్చదనం తోడై కనులకింపైన పాఠశాలలో తరగతి గదులకు చీకట్లు కమ్ముకున్న వేళ. పాఠశాల విద్యార్థులకు చదువుటకు రాయుటకు వెలుగును ప్రసరింపజేసే దిశలో మేము సైతం పాఠశాలకు చేయూతనిస్తాము అనే ధోరణిలో కొత్తగా వచ్చిన ఉపాధ్యాయుడు మోహన్ అడిగగానే మహత్కార్యముగా భావించి బూర్గంపాడు మండల ఆంధ్రప్రభ విలేఖరి మల్లారెడ్డి పాఠశాల పూర్వ విద్యార్థి హనీఫ్ సహృదయంతో చలించి పాఠశాల ఉపాధ్యాయులకు 20 ట్యూబ్ లైట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఆదినారాయణ ఉపాధ్యాయ బృందానికి అందజేశారు. పాఠశాల అభివృద్ధిలో మేము ఇంకా పాలుపంచుకుంటామని 10 ఫ్యాన్లు కూడా ఇవ్వడానికి అంగీకరించారు. దీనికి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్దన్ లీలా బాలు ఉమ దేవి భాస్కర్ రవి రమాసుజాత ,పద్మావతి రాంప్రసాద్ శైలజ బాబురావు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం పెండింగ్ ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలి

### సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు

**మణుగూరు, జూలై 23, ప్రజాజ్యోతి**

మండల కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం వర్కర్ల ముఖ్య కార్యకర్తల సమావేశంలో అరుణ అధ్యక్షతన జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ మండలంలో మధ్యాహ్నం భోజన వర్కర్లు విద్యార్థులకు నాణ్యమైన భోజనము, రాగి మాల్ట్ పిల్లలకి అందిస్తున్నారని, ప్రభుత్వం వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాళ్లకి వంట బిల్లులు జీతాలు సకాలంలో అందించటం లేదని, అందుకు కాని వాళ్లు అప్పులు చేసి వంట వండి పెడుతున్నారని ఆయన రాష్ట్ర ప్రభుత్వం కనికరించటం లేదని వాళ్లకి పిఎఫ్ ఈఎస్ఐ 10000 జీతం ఇవ్వాలని పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణ విడుదల చేయాలని ప్రభుత్వాం. వారికి వంట సరుకులు, కోడిగుడ్లు, గ్యాస్ సరిపడా వంట పాత్రలు కిచెన్ రూమ్ లో ఏర్పాటు చేసి మెరుగైన వసతులు కల్పించాలని వారు కోరారు లేని పక్షంలో ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని. అన్నారు సిఐటియు జిల్లా నాయకులు రంగా. శైలజ. విజయ. సరిత కొంతమంది పాల్గొన్నారు.

